
# శేషపుష్పం



"రామయ్యగారూ!" అన్న పిలుపుతో తలుపు తీసింది లలిత. ఎదురుగా ఉన్న వ్యక్తిని చూసి నిశ్చేష్టురాలయింది. గాలి విసురుకు ఎండుటాకులా, రెపరెప లాడిందామె హృదయం.

ఎదుటి వ్యక్తి కూడా ఒక్క క్షణం అచేతనుడయ్యాడు. మాటలు వెతుక్కో వలసి వచ్చింది. ఆశ్చర్యంతో మిళితమైన వణుకుకంఠంతో, 'లలిత!' అని స్వగతంగా అన్నాడు.

'ఉఁ' అని మాత్రం అనకల్గిందామె.

రామయ్యగారికి నలభయ్యవ పడి దాటింది. జుట్టంతా తెల్లగాపండిపోయింది.

అప్పుడే కాళ్ళూ చేతులూ కడుక్కొని హాల్లోకి వచ్చారు. వాళ్ళిద్దర్నీ చూసి

వారణాసి సీతామాణిక్యాంబ

అయోమయ స్థితిలో పడ్డారు. హడావుడిగా_

"అదేమిటి లలితా! అతిథిని అవతలే నుంచోపెట్టావు?" అని రామంకేసి తిరిగి, "రండి, మీకోసమే ఎదురుచూస్తున్నాను. కుర్చీలో కూర్చోండి." అన్నారు.

లలిత చీరచెరుగుతో శరీరం అంతా కప్పుకొని మరొక్కసారి, రామంకేసి నిర్జీవంగా చూసి లోపలికి పోయింది. రామం ఒక్కొక్క అడుగే భారంగా వేస్తూ హాల్లో ప్రవేశించి కుర్చీలో కూర్చున్నాడు.

రామయ్యగారు కాళ్లూచేతులూ తుడుచుకొని, తెల్లనిచొక్కా తొడుక్కొన్నారు. కట్టుకొన్నపంచె ఒకసారి విదిలించి, కుచ్చెళ్ళు సరిచేసి రామం దగ్గరగా కుర్చీ లాక్కొని కూర్చొన్నారు. ఈ పనులు చేస్తూనే, రామం యోగక్షేమాలు అడిగి తెలిసికొన్నారు. ఒక్కక్షణం నిశ్శబ్దంగా గడిచింది.

లోపల తలుపుచాటునుండి "సిద్ధమైంది, రావచ్చు" అన్నమాటలు వినిపించాయి. ఆ మాటలు వచ్చినవైపే చెవులు రిక్కించి విన్నాడు రామం. ఆ స్వరం పరిచితమైనదే. అతని ఆలోచనలు అడవితీగల్లాగ అల్లుకోకముందే, రామయ్యగారు అన్నారు," రండి, కాస్త ఫలహారం ..."

మౌనంగా రామయ్యగార్ని అనుసరించాడు రామం. [illegible]

పీటలు, వాటికి ఎదురుగా శుభ్రమైన అరిటాకులు, వాటిలో గారెలు, పులిహోర వడ్డించబడిఉన్నాయి.

ఇద్దరూ చెరొక పీటమీద కూర్చున్నారు.

లలిత ప్రాణా లుగ్గబెట్టి నేతిపాత్రతో వచ్చింది.

"ఈమె, నా భార్య," అన్నారు రామయ్యగారు. సిగ్గుతో కుంచించుకుపోయింది లలిత. రామానికి నెయ్యి వడ్డిస్తూంటే చేయి వణికింది.

లలితవైపుకు తిరిగి, "లలితా, ఇందాక చెప్పానే, ఈయన్ని గురించే. వారంరోజుల క్రితమే, ఈ ఊరు బదిలీ అయింది. మంచి చదరంగం ఆటగాడు. వీణకూడా వాయిస్తారు. నాకు వీణపాట ఎలాఉన్నా, ఈయనతో రోజూ సాయంత్రము ఓ ఎత్తు వెయ్యందే తోచదు."

రామం మెల్లగా తల పైకెత్తాడు.

"ఆఁ, ఏవోలెండి, నన్ను అనవసరంగా పొగుడుతున్నారు," అన్నాడు.

రామయ్యగారు మధ్యలో అడ్డుకొని, "అలా అనకండి మేష్టారూ! ఎవరిలోనైనా ఒక గొప్పతనముంటే, మనసారా అభినందించగల హృదయం కావాలి," అన్నారు.

"మంచివాడు" అని మనసులోనే అభినందించాడు రామం. తనభర్తకు ఈయనతో ఒక్క వారంరోజుల్లోనే ఇంత స్నేహం ఎలా ఏర్పడిందా అని

భర్త రామంతోఁటే నన్నమాట చదరం
గము ఆడి, రాత్రి ప్రొద్దుపోయాక వస్తు
న్నారు. ఆమెమనసుకు ఏదో అసంతృప్తి
కలిగింది.

ఫలహారం చేయడం ముగియగానే.
రామం, రామయ్యగా ర్లిద్దరూ హాల్లోకి
వచ్చి కూర్చున్నారు.

రామయ్యగా రన్నారు: "మిమ్మల్ని
మా చేనుగట్టుమీద చూసినప్పుడే, మీతో
స్నేహం చేయా లనిపించింది. అందుకే
ఏదో ప్రసంగం పెట్టుకొని చదరంగం
ఆడుతూ ఉంటాను."

"క్రొత్త ప్రదేశంలో మీలాంటివారు
స్నేహితులుగా దొరకటం నా
అదృష్టం."

"అంతమా టనకండి! నాకు వ్యవ
సాయం తప్ప మరో ధ్యాసలేదు. అంటే
ఎప్పుడూ విశ్రాంతి, మీకులాగ, అధి
కార్లకు భయపడ నవసరం లేదు. మీకు
తీరికున్నప్పుడల్లా మా యింటికి
రావచ్చు."

"కృతజ్ఞుణ్ణి"

"సరే ఒకఎత్తు వేద్దామా." అంటూ
పావుల్ని సరిచేశారు. ఇద్దరూ ఆటలో
తన్మయులయ్యారు. అలా ఎంతసేప
యిందో ఒక్కరికీ తెలియదు,

"పాలు తియ్యాలి; ఇక లేవండి,"
అన్న లలిత మృదుకంఠం నిశ్శబ్దతను
భంగపరిచింది.

రామం ఉలిక్కిపడ్డాడు. ఆ స్వరం
తనకు పరిచితమే.

"సరే! రేపు మళ్ళీ," రామం లేచి
నించున్నాడు,

"మరచిపోకండి." రామాన్ని సాగ
నంపారు రామయ్యగారు.

## 2

నిస్సత్తువుగా ఇల్లు చేరాడు రామం.
బట్టలు మార్చి మంచంమీద వెల్లకిలా
పడుకొన్నాడు. ఆలోచనలతో ఎంత
సైమయ్యిందీ తెలియలేదు.

"అయ్యా! భోంచెయ్యరూ?"
అన్నాడు కుర్రాడు.

"ఉహుం... చెయ్యను. నువ్వు చేసి
పడుకో."

కుర్రాడు వెళ్ళిపోయాడు యాంత్రి
కంగా. రామం అనుకొన్నాడు: 'తనని
రెట్టించి భోంచెయ్యమని అడగలేదు
కుర్రాడు. ఔను, తనని బ్రతిమాలేవారూ,
వేళకు ఏమి కావాలో చూసేవారూ, ఎవ
రున్నారూ?'

రెండేళ్ళక్రితం తను రామాపురంలో
ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఉండేవాడు.
అధికార్ల అభీష్టానుసారం ఈ రెండేళ్ళలో
రెండు గ్రామాలు చూశాడు. ప్రతి
ఊళ్ళోనూ వంటకోసమని ఒక కుర్రాణ్ణి
చూసుకోవడం, కాలక్షేపం చేయడం.
తనకు ఆసరా ఎవరూలేరు. వేడీ వెచ్చనా
చూసే దిక్కులేదు. రెండుమూడురోజులు
అనారోగ్యంతో పడిఉన్నా "ఎలా

ఉన్నావు? ఏం కావాలి?" అని ఒక వాత్సల్యపూర్వకమైన మాటకు నోచుకోలేదు. అతనికళ్ళు చెమ్మగిల్లాయి. అతను అనుకొన్నాడు. రెండేళ్ళక్రితం రామాపురంలో నాల్గునెలలుపాటు కరుణాపూరిత వాతావరణంలో ఉన్నాడు. దానిని శాశ్వతం చేసుకోలేక పోయాడు. బహుశా తను పిరికివాడేమో.

రామాపురంలో ఉద్యోగం చేస్తున్నపుడు, తను లలితగారింట్లోనే ఉన్నాడు. ఆమెకు ఒక్క అమ్మమ్మ తప్ప 'నా' అన్నవా ళ్లెవరూలేరు. అప్పటికే లలిత షోడశప్రాయ, అందాలు చిందే నిండు జాబిలి. నవ్వితే సొట్టలుపడే నున్నని బుగ్గలు. ఆమె కప్పటికి పెండ్లి కాలేదు.

"మగవాళ్ళు కాళ్ళు అరిగేటట్లు తిరుగుతూ ఉంటేనే ఒక ట్టాన్ని అమ్మాయిలకు పెళ్ళిళ్ళు కావటం లేదు కదా! అలాంటిది అడదాన్ని, పైగా డబ్బులేనిదాన్ని; నా మనుమరాల్ని ఒక అయ్యచేతిలో పెట్టటమంటే అంతతేలిగ్గా అయ్యేపనా నాయనా!" అనేది లలిత అమ్మమ్మగారు.

లలితతో పరిచయం తేలిగ్గానే అయింది తనకి. సాయంత్రమప్పుడు ఆమెకు వీణ నేర్పుతూ ఉండేవాడు. ఏవైనా క్రొత్తపుస్తకాలు చదివి వినిపించేవాడు.

ఒకరోజు సాయంత్రం లలిత బాగా ముస్తాబై వచ్చింది. తను ఒక్కసారి ఆమెను తేరిపార చూశాడు.

లలిత నవ్వుతూ, "అదేమిటి మేష్టారూ, క్రొత్తగా చూస్తున్నారు?" అంది.

"ఔను! లలితా, నీలో ఏదో క్రొత్తదనం కనిపిస్తోంది."

లలిత గలగలా నవ్వింది. కాసేపు వీణాసాధన అయ్యాక నెమ్మదిగా వెళ్ళిపోయింది.

# 3

ఆరోజు సాయంత్రం మసురుగా ఉంది. మధ్య మధ్య ఈదరగాలి. దసరా పండుగ ఇంక నాలుగైదురోజు లుంది. కిటికీలోంచి జల్లు కొడుతోంది. మంచం మీద పడుకొని ఆలోచిస్తున్నాడు రామం. అడుగులో అడుగు వేసుకొంటూ వచ్చింది లలిత.

"మేష్టారూ! ఇవి తీసుకోండి."

లలిత చేతిలో పళ్లెం చూశాడు. దానిలో వేడివేడి గారెలున్నాయి. వాతావరణానికి సరిపోయేట్లు ఫలహారం బాగానే ఉంది. ఆకలికూడా వేస్తున్నట్లనిపించింది. పళ్లెం అందుకొని, కాళీ చేసేశాడు. లలిత రెప్ప వాల్చకుండా చూస్తోంది.

"ఇంకో రెండు తీసికురానా?" అంది చిన్న నవ్వుతో.

చెంబెడునీళ్లు గడగడా తాగి "వద్దు" అని "అబ్బ ఏంరుచి... ఏం రుచి..." అన్నాడు.

"అమ్మమ్మ చేసిన వంటకాలు ఏవైన అంత బాగుంటాయి."

"ఏమో ఎవరు చేశారో, నేను చూశానా? నీ చేతులమీదుగా అందుకొన్నాను. రుచిగా ఉన్నాయి... అంతే..."

లలిత సిగ్గుపడింది. కనురెప్పలు సగం మూసి క్రిందకు చూస్తూ,

"ఇవాళ నా పుట్టిన రోజు- అందుకని..."

"ఓ, అదా సంగతి... అయితే నీ పుట్టిన రోజుకు నే నేమి బహుమతి ఇవ్వాలి?"

"మీరు నాకు వీణ నేర్పుతున్నారు. చదువు చెప్పుతున్నారు. మీకు గురుదక్షిణ ఏమి ఇవ్వాలి?"

"ఆలోచించుకొని ఇద్దువుగానిలే. ముందు నీ పుట్టినరోజుకి ఈ రుమాలు బహూమతిగా తీసుకో."

లలిత రుమాలుని అందుకొంది. నొల్లుపూలలా, చక్కటి లతలూ పువ్వులూ, రంగు రంగు దారాలతో అల్లబడి ఉన్నాయి. మధ్య ఎర్రదారంతో "రామం" అని పెద్ద అక్షరాలు కుట్టబడి ఉన్నాయి.

"లలితా, ఇది నా స్వహస్తంతో తయారుచేసింది," అన్నాడు రామం నవ్వుతూ.

లలిత కొంచెం సేపు రుమాల్ని ఇటూ అటూ త్రిప్పుతూ, "మీరు ఆడవారైనా బాగుండును..." అని చటుక్కున నాలుక కరుచుకొంది. కొంచెం సిగ్గుపడింది. బుగ్గలు ఎరుపెక్కాయి.

"ఔను నేనూ అలా అనుకొంటూంటాను. నువ్వు మగవాడి వయిపోతే... నేను..."

లలిత ఒక్క క్షణంకూడా నిలబడలేక పోయింది. ఆమె విశాలనేత్రాలు రామం ముఖాన్ని పరీక్షించాయి. సీతాకోక చిలుకలా తుర్రుమని పారిపోయింది. లలిత వీక్షణాలు రామాన్ని గిలిగింతలు పెట్టాయి. అవ్యక్తానందంతో, ఒళ్లు విరుచుకొని, మంచంమీదకు వాల్చాడు. కిటికీలోంచి చూస్తే ఇంకా తుంపర పడుతూనే ఉంది.

## 4

లలిత వస్తూనే, "ఈ రోజు ఇక్కడ వద్దుబాబూ, బావిదగ్గర కూర్చుందాం" అంది.

రామం వీణ పట్టుకు లేచాడు. బావి దగ్గర అరటిచెట్లు సగం గెలలతో, సగం పువ్వులతో వింత సువాసన విరజిమ్ముతున్నాయి. కొంచెం దూరంలో నాలుగైదు చేమంతిమొక్కలు పచ్చని పువ్వులతో కలకల లాడుతున్నాయి. జామిచెట్టుమీద జాతి రామచిలుక పచ్చికాయను "కటుక్కు" మనిపిస్తోంది. శుభ్రమైన నూతి చప్టామీద కూర్చున్నారు లలితా రామంలు.

"లలితా! మీ అమ్మమ్మగారు కనిపించరేం?"

"ఈవేళ కార్తీక సోమవారంగా, గుళ్ళోకి వెళ్ళింది."

"ఓహో!"

కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"మేష్టారూ, మిమ్మల్ని ఒకటి అడగనా?" అంది లలిత సంశయిస్తూ.

"అడుగు... దాని కేం?" కండ్లు త్రిప్పుతూ అన్నాడు రామం.

"మీరు... మీరు... ఇంకా... పెళ్ళి చేసుకోలేదేం?" తల పైకెత్తకుండానే అడిగింది లలిత.

రామం ఆశ్చర్య పడ్డాడు. లలిత అమాయకంగా అడిగిందా? లేక మనసులో ఏదైనా ఊహించుకొని ఈ ప్రశ్న వేసిందా? ఒక్క-క్షణం స్తబ్ధుడయి, జవాబు చెప్పలేక పోయాడు. చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చినవాడిపలె, "ఇందుకూ..." అన్నాడు లలిత చేతిని పట్టుకొంటూ.

భీతహరిణేక్షిలా, లలిత కనురెప్పలు టపటప లాడించింది. ఇంతలోనే సిగ్గు ముంచెత్తుకొచ్చింది. సర్వావయవాలూ, కుంచించుకుపోయాయి. తనచేతిని తీసికోవాలన్న ప్రయత్నంకూడా మరిచిపోయి, నేలకేసిచూస్తూ ఊరుకొంది.

శివార్చన చేసికొని, లలిత అమ్మమ్మగారు కీర్తన పాడుకొంటూ వచ్చారు. లలితా రామంలు ఊహాలోకంనుంచి ఊడిపడ్డారు. లలిత తనచేతిని రామంచేతినుంచి నెమ్మదిగా తీసేసుకొంది.

"నాయనా, లలిత పిచ్చిపిల్ల. ఏమీ తెలియదు. నా తర్వాత దానికి దిక్కెవరో; ఆ దేవుడికే తెలియాలి. అమ్మా నాన్నా, తోడూ నీడా, ఎవ్వరూలేరు. ఒక అయ్యచేతిలో పెట్టేవరకూ..."

"చాల్లే...అమ్మమ్మా! ఎప్పుడూ ఒకటేగొడవ," అని అడ్డుకొంది లలిత.

"సరే. నక్షత్రదర్శనం అయింది. రా అమ్మా ... అబ్బాయికికూడా తీసికురా. మీరు తిన్నాక, నేనూ తింటాను."

"అదేమిటి మామ్మగారూ, నాకు హోటలునుంచి కారియర్ వస్తుందిగా."

"అహం, అలా వీల్లేదండి అబ్బాయిగారూ ... ఈవేళ కార్తీక సోమవారం, పగలంతా ఉపవాసం అమ్మమ్మ. అందుకు ఔపోసన వడ్డిస్తుంది మీకు," అంది లలిత నవ్వుతూ.

అంతలోనే "అబ్బాయిగారూ!" అన్నందుకు కొంత సిగ్గుపడింది వాళ్ళిద్దరూ దగ్గరవుతూన్నట్లు ఆలోచన రాగానే, చీరచెంగుతో ఒళ్ళంతా కప్పుకొంటూ, "పద, అమ్మమ్మా" అని పరుగుతీసింది.

"పిచ్చిపిల్ల!" నిట్టూర్చిం దావిడ.

# 5

ఆ కార్తీకమాసంలో ఒక ఆదివారం—లలిత ఘల్లు, ఘల్లుమని అడుగులేస్తూ "మేష్టారూ" అని గదిముందు నుంచుని పిలిచింది.

"లోపలికి రావచ్చు."

రామం కుర్చీలో కూర్చుని ఏదో వ్రాసుకొంటున్నాడు. తల పైకెత్తి లలిత వైపు చూశాడు. తలంటి పోసుకున్నట్లున్న ముంగురులు గాలిలో స్వేచ్ఛగా నాట్య మాడుతున్నాయి. తెల్లటి మెత్తని చీర, దూదిపింజలాంటి మేఘాన్ని స్ఫురణకు తెస్తోంది. ఒకేఒక్క చామంతి పువ్వు తలలో తురిమింది. ఆమెవైపు తదేకంగా రెండుక్షణాలు చూశాడు.

"మీ రింకా ఇలానే కూర్చున్నారా? లేవండి, లేవండి ... సామాను బళ్ళు, బయల్దేరివెళ్ళాయి." అంది లలిత హడావుడిగా.

ఊళ్ళోవాళ్ళు దగ్గర్లో ఉన్న ఉసిరి తోపులో వనభోజనం ఏర్పాటు చేసికొన్నారు. లలితపట్టుదలవల్ల కామ్మమ్మ గారుకూడా వెళ్ళటానికి నిశ్చయించారు. ఈ విషయం రామానికి తెలియదు. అందుకే, "ఎక్కడికి లలితా? అత్తవారింటికా?" చాలామృదువుగా అడిగాడు.

"అబ్బ పొండి ... ఎప్పుడూ వేళాకోళాలే..." మూతి ముచ్చటగా ముడిచింది. 'అభినయం అన్నది ఆడవాళ్ళ సొత్తు' అనుకొన్నాడు రామం. ఏ కోణములో నైనా, ఏ వయసులో నైనా అందంగా ఉండేది స్త్రీ జాతా? పురుషునిచే వీక్షించబడే స్త్రీ సుందరంగా ఉన్నట్లు కనబడుతుందా? ఏది ఏమైనా, కోపంలో మూతి ముడిచేసికొన్న లలిత, వెంటనే, ఆకుపచ్చని ఆకులమధ్య వేయిమల్లెలు ఒక్కసారి విరిసి గుబాళించినట్లు నవ్వింది. 'ఇంత అందంగా ఉంటే ఎలాగ?' అనుకొన్నాడు రామం.

"లేవండీ..." విసుగ్గా అంది లలిత.

"ఎక్కడికి?" అనుమానంగా అడిగాడు రామం.

"ఉసిరితోపులోకి..."

"ఎందుకు?"

"ఉసిరితోపులోకి ఎందుకు వెడతారు, ఈ కార్తీకమాసంలో?" చిరుకోపంతో ఎదురుప్రశ్న వేసింది లలిత.

ఎందుకు వెడతారో రామానికి తెలుసునా? కొంతమంది యువకులు కళాశాలల్లో చదువుతూ, అనేక ముఖ్యవిషయాల్ని నేర్చుకోటానికి ప్రయత్నించరు. ఎందుకంటె పూర్వపు తాతల, అమ్మమ్మల ఆచారాలు అర్థం లేనివనీ, వాటిని సైంటిఫిక్‌గా నిరూపించలేమనీ. కాని చాలాచిన్నవిగా కనుపించే విషయాలే ఒక్కొక్కప్పుడు పెద్దవాటికి ప్రాతిపదికలు. అవి ఈ ప్రపంచంలోకి ఏవో విశేషం లేనిదే వచ్చి ఉండవు "వాటి పుట్టుపూర్వోత్తరాలు తెలిసికొందాం," అనే ఆతృత ఉండదు. గజిబిజిగా ఉండే అనేక ఆచరణలనుగూర్చి ఆలోచించే శక్తిలేక, 'సూపర్‌స్టిషన్స్' అని ప్రక్కకు నెట్టేస్తారు. ఆకోవకు చెందినవాడే రామం. "కార్తీకమాసంలో ఉసిరితోటకు ఎందుకు వెడతారు? కాయలు కోసుకోవటానికా?" అనుకొన్నాడు రామం.

"ఏమిటి ఆలోచిస్తున్నారు? ఊళ్ళో వాళ్లు వనభోజనానికి వెడుతున్నారు. మనం కూడా వెడదాం. అమ్మమ్మ సిద్ధంగా ఉంది. సామాను బండిమీద వెళ్ళింది; లేవండి," అంది లలిత ఆత్రంగా; అప్పటికే చాలా ఆలస్యమైనట్లు.

రామం కొంచెం ఇబ్బందిపడ్డాడు. ఇప్పటికే తను చేస్తున్నది తప్పు అనిపించింది. వయసువచ్చిన ఆడపిల్ల, ముసలి అమ్మమ్మతప్ప మరెవరూలేని ఇంట్లో ఉంటున్నాడు. పైగా లలితతో చాలా చనువుగా ఉంటున్నాడు. అనేకసార్లు, ఆమెకు దగ్గరగా కూర్చుని, పాఠాలు చెబుతూఉండగా బయటివాళ్ళ దృష్టిలో పడ్డాడు. అంతవరకూ తను ఎంత పవిత్రంగా ఉన్నా మనసుకు మాత్రం ఎబ్బెట్టుగా తోచింది. ఊళ్లోవాళ్ళు తనను గూర్చి ఏమనుకొంటున్నారో అన్న భయము ఆవరించింది. లలితకు చనువిచ్చాడు. వెర్రిఆశలు కల్పిస్తున్నాడు. కవ్వించి మురిపిస్తున్నాడు. కాని ధైర్యం చేసి, 'లలితా నిన్ను పెళ్ళి చేసికొంటా' నని అనలేకపోతున్నాడు. తన సందిగ్ధావస్థ తనకే అర్థంకావటంలేదు. ఎవరి సానుభూతి తనకి దొరుకుతుంది? చివరకు అనునయ ధోరణిలో అన్నాడు: "లలితా, నేను రాను. ఏమీ బాధపడకు. నువ్వెళ్ళు."

లలితకు నిరాశ అయింది. కళ్ళు తడి అవటానికి ఎంతో సేపు పట్టలేదు. ఆనందము ఇగిరిపోగా, పొడిగొంతుతో, "ఏం, ఎందుకని? మావెంట రమ్మని అడిగే తాహతు మాకు లేదేమో?" అంది.

"అహఁ, అలా అనకు లలితా! మన మంచికే చెబుతున్నాను."

"ఏమి టా మంచి? కొంచెం వివరించండి?"

"ఇప్పటికే నేను మీ ఇంట్లో ఉంటున్నందుకు పైవాళ్లు ఏమనుకొంటున్నారో? ఇప్పుడీ విధంగా కలిసివెడితే..."

"ఆత్మీయులు ఒకచోట కలిసి ఉన్నారనుకొంటారు. దానికి లోకం ఈర్ష్య చెందినా మనకు లోపించిం దేమీలేదు." ఈ మాటలు తలుపువెనకనుంచి వినిపించాయి. ఇంతలోనే కామ్మమ్మగారు, ఎదురుగా వచ్చి, "ఔను నాయనా, నేను అందరికీ చెప్పేశాను. నువ్వు నా వేలు విడిచిన మనుమడివని. అటువంటి దేదో లేకపోతే, ఇంతటి అనుబంధం ఎలా సంభవం?" అని ఊరుకొంది.

పచ్చిదనంలేని, పండుతమలపాకులా, మూర్తీభవించిన పూర్వాచారంలాగా ఉంది కామమ్మగారు. ఆమె ఏమీ చదువుకోలేదు. ఆమె తన పేరుకూడా వ్రాయలేదు. రామం ఆశ్చర్యాంబుధిలో తలమునక లయ్యాడు. కామ్మమ్మగారు తిరిగి అంది:

"బలహీనత మానవుడి శత్రువు. అది ఎప్పుడూ మనలో ఒకభాగంగా మనసును అంటిపెట్టుకొనే ఉంటుంది. సహజంగా మనసే పటిష్ఠమైనది. గట్టిగా ఉన్నంత వరకూ, మానవుడికి వక్రమార్గంలేదు. నీ మనసు బలమైనదని నా నమ్మకం"

రామం, ఆమె వాగ్ధోరణికి అచ్చెరువొందాడు. నోటమాట పెకిలిరాలేదు. ఒక్కనిమిషం స్తబ్ధుగా ఉండిపోయాడు. వెంటనే తేరుకొని, "పదండి వస్తున్నాను," అన్నాడు.

మాటలు బావిలోంచి వచ్చినట్లున్నాయి.

## 6

సాయంత్రం ఇంటి కొచ్చేటప్పటికి చాలా ప్రొద్దుపోయింది. రామం మంచం మీద పండుకొని ఆలోచిస్తున్నాడు. తాను నిజంగా లలితను ప్రేమిస్తున్నాడా? 'ప్రేమ' అనే పదానికి పూర్తి అర్థం తెలియటంలేదు. ఏదైనా ఒక ఆకర్షణీయమైన వస్తువును తనదిగా చేసికోవాలనుకొనేది మానవస్వభావం. చిన్నపిల్లవాడు క్రొత్తపుస్తకాన్ని ఎంతో 'ఇది'గా చూసుకొంటాడు. దానికి మంచి అట్ట వేస్తాడు. నెమిలికన్నులు, వెండిరేకులు పుస్తకంలో దాస్తాడు. రోజూ ఉదయమే ఒకసారి దాన్ని చూసుకొంటాడు. కొంత కాలానికి ఆ లాలస పోతుంది. ఈ కోరిక వయసుబట్టి ఉంటుంది. సరిగ్గా ఇదే కోణంలో ఆలోచిస్తున్నాడు రామం. లలిత అందమైన, వయసులో ఉన్న అమ్మాయి. ఆమె తనను బలంగా ఆకర్షిస్తోంది. ఆమె ఎప్పుడూ తనదిగా ఉండాలి. అయితే ఆమెను కాంక్షించటం లేదా? దానికి సంతృప్తికరమైన సమాధానం దొరకటంలేదు. 'లేదు' అని సమాధానించుకోవటానికి అతనికి ధైర్యం చాలటంలేదు. 'పోనీ ఆమెను పెళ్ళి చేసికొంటేనో' అన్న ఆలోచన వచ్చినా తెగింపులేక సతమత మవుతున్నాడు. మరి తన నిజమైన ఆందోళనకు కారణమూ కనిపించటంలేదు.

సాయంత్రం తోపునుంచి వచ్చేటప్పుడు తన వేడిరక్తం ఉరకలెత్తింది. వర్షంలో పూర్తిగా తడిసిపోయారు. లలిత ఒంటిని చీర పూర్తిగా అంటిపెట్టుకుపోయింది. అప్పుడామె సముద్రంనుంచి బయటపడ్డ శంఖంలాగ ఉన్నది. ఆ విగ్రహం రామానికి మత్తు కలిగించింది. రేగడినేలలో లలిత అడుగులు తడబడుతున్నాయి; జారిపడబోయింది కూడా. రామం నరాలు వేడితో ప్రేలిపోతున్నాయి. లలిత ఆశగా చూసింది అతనివైపు. కాస్త చెయ్యి అందించమన్నట్లు. ఏదో సంబంధంలేని ప్రయాణీకునివలె, త్వరగా అడుగులు వేసుకొచ్చేశాడు అదుకోడానికి.

అప్పటి తన ప్రవర్తన, ఇప్పుడు కళ్ళ

"ఏమిటి ఆలోచిస్తున్నారు? ఊళ్ళో వాళ్లు వనభోజనానికి వెడుతున్నారు. మనం కూడా వెడదాం. అమ్మమ్మ సిద్ధంగా ఉంది. సామాను బండిమీద వెళ్ళింది; లేవండి," అంది లలిత ఆత్రంగా; అప్పటికే చాలా ఆలస్యమైనట్లు.

రామం కొంచెం ఇబ్బందిపడ్డాడు. ఇప్పటికే తను చేస్తున్నది తప్పు అనిపించింది. వయసువచ్చిన ఆడపిల్ల, ముసలి అమ్మమ్మతప్ప మరెవరూలేని ఇంట్లో ఉంటున్నాడు. పైగా లలితతో చాలా చనువుగా ఉంటున్నాడు. అనేకసార్లు, ఆమెకు దగ్గరగా కూర్చుని, పాఠాలు చెబుతూఉండగా బయటివాళ్ళ దృష్టిలో పడ్డాడు. అంతవరకూ తను ఎంత పవిత్రంగా ఉన్నా మనసుకు మాత్రం ఎబ్బెట్టుగా తోచింది. ఊళ్లోవాళ్ళు తనను గూర్చి ఏమనుకొంటున్నారో అన్న భయము ఆవరించింది. లలితకు చనువిచ్చాడు. వెర్రిఆశలు కల్పిస్తున్నాడు. కవ్వించి మురిపిస్తున్నాడు. కాని ధైర్యం చేసి, 'లలితా నిన్ను పెళ్ళి చేసికొంటా' నని అనలేకపోతున్నాడు. తన సంధిగ్ధావస్థ తనకే అర్థంకావటంలేదు. ఎవరి సానుభూతి తనకి దొరుకుతుంది? చివరకు అనునయ ధోరణిలో అన్నాడు: "లలితా, నేను రాను. ఏమీ బాధపడకు. ను వ్వెళ్ళు."

లలితకు నిరాశ అయింది. కళ్ళు తడి అవటానికి ఎంతో సేపు పట్టలేదు. ఆనందము ఇగిరిపోగా, పోడిగొంతుతో, "ఏం, ఎందుకని? మావెంట రమ్మని అడిగే తాహతు మాకు లేదేమో?" అంది.

"అహఁ, అలా అనకు లలితా! మన మంచికే చెబుతున్నాను."

"ఏమి టా మంచి? కొంచెం వివరించండి?"

''ఇప్పటికే నేను మీ ఇంట్లో ఉంటున్నందుకు పైవాళ్లు ఏమనుకొంటున్నారో? ఇప్పు డీ విధంగా కలిసివెడితే..."

"ఆత్మీయులు ఒకచోట కలిసి ఉన్నా రనుకొంటారు. దానికి లోకం ఈర్ష్య చెందినా మనకు లోపించిం దేమీలేదు." ఈ మాటలు తలుపువెనకనుంచి వినిపించాయి. ఇంతలోనే కామ్మమ్మగారు, ఎదురుగా వచ్చి, "ఔను నాయనా, నేను అందరికీ చెప్పేశాను. నువ్వు నా వేలు విడిచిన మనుమడివని. అటువంటి దేదో లేకపోతే, ఇంతటి అనుబంధం ఎలా సంభవం?" అని ఊరుకొంది.

పచ్చిదనంలేని, పండుతమలపాకులా, మూర్తీభవించిన పూర్వాచారంలాగా ఉంది కామమ్మగారు. ఆమె ఏమీ చదువుకోలేదు. ఆమె తన పేరుకూడా వ్రాయలేదు రామం ఆశ్చర్యాంబుధిలో తలమునక లయ్యాడు. కామ్మమ్మగారు తిరిగి అంది:

"బలహీనత మానవుడి శత్రువు. అది ఎప్పుడూ మనలో ఒక భాగంగా మనసును అంటిపెట్టుకొనే ఉంటుంది. సహజంగా మనసే పటిష్ఠమైనది. గట్టిగా ఉన్నంత వరకూ, మానవుడికి వక్రమార్గంలేదు. నీ మనసు బలమైనదని నా నమ్మకం."

రామం, ఆమె వాగ్ధోరణికి అచ్చెరువొందాడు. నోటమాట పెకిలిరాలేదు. ఒక్కనిమిషం స్తబ్ధుగా ఉండిపోయాడు. వెంటనే తేరుకొని, "పదండి వస్తున్నాను," అన్నాడు.

మాటలు బావిలోంచి వచ్చినట్లున్నాయి.

## 6

సాయంత్రం ఇంటి కొచ్చేటప్పటికి చాలా ప్రొద్దుపోయింది. రామం మంచం మీద పండుకొని ఆలోచిస్తున్నాడు. తాను నిజంగా లలితను ప్రేమిస్తున్నాడా? 'ప్రేమ' అనే పదానికి పూర్తి అర్థం తెలియటంలేదు. ఏదైనా ఒక ఆకర్షణీయమైన వస్తువును తనదిగా చేసికోవాలనుకొనేది మానవస్వభావం. చిన్నపిల్లవాడు క్రొత్తపుస్తకాన్ని ఎంతో 'ఇది'గా చూసుకొంటాడు. దానికి మంచి అట్ట వేస్తాడు. నెమిలికన్నులు, వెండిరేకులు పుస్తకంలో దాస్తాడు. రోజూ ఉదయమే ఒకసారి దాన్ని చూసుకొంటాడు. కొంత కాలానికి ఆ లాలస పోతుంది. ఈ కోరిక వయసుబట్టి ఉంటుంది. సరిగ్గా ఇదే కోణంలో ఆలోచిస్తున్నాడు రామం. లలిత అందమైన, వయసులో ఉన్న అమ్మాయి. ఆమె తనను బలంగా ఆకర్షిస్తోంది. ఆమె ఎప్పుడూ తనదిగా ఉండాలి. అయితే ఆమెను కాంక్షించటం లేదా? దానికి సంతృప్తికరమైన సమాధానం దొరకటంలేదు. 'లేదు' అని సమాధానించుకోవటానికి అతనికి ధైర్యం చాలటంలేదు. 'పోనీ ఆమెను పెళ్ళి చేసికొంటేనో' అన్న ఆలోచన వచ్చినా తెగింపులేక సతమత మవుతున్నాడు. మరి తన నిజమైన ఆందోళనకు కారణమూ కనిపించటంలేదు.

సాయంత్రం తోపునుంచి వచ్చేటప్పుడు తన వేడిరక్తం ఉరుకులెత్తింది. వర్షంలో పూర్తిగా తడిసిపోయారు. లలిత ఒంటిని చీర పూర్తిగా అంటిపెట్టుకుపోయింది. అప్పుడామె సముద్రంనుంచి బయటపడ్డ శంఖంలాగ ఉన్నది. ఆ విగ్రహం రామానికి మత్తు కలిగించింది. రేగడినేలలో లలిత అడుగులు తడబడుతున్నాయి; జారిపడబోయింది కూడా. రామం నరాలు వేడితో ప్రేలిపోతున్నాయి. లలిత ఆశగా చూసింది అతనివైపు, కాస్త చెయ్యి అందించమన్నట్లు. ఏదో సంబంధంలేని ప్రయాణీకునివలె, త్వరగా అడుగులు వేసుకొచ్చేశాడు ఆదుకోడానికి.

అప్పటి తన ప్రవర్తన, ఇప్పుడు కళ్ళ

నీళ్ళు తెప్పిస్తోంది. తనికక్కడ ఒక్క రోజూ ఉండలేదు. తన మానసికావేదనకు శాంతి కావాలి. సెలవు పెట్టేసి ఎక్కడికైనా పోవాలనిపించింది. ఎక్కువ రోజులు సెలవు పెట్టేస్తే ఇంకోచోటికి బదిలీ చేస్తారు. సరిగ్గా అంతే జరిగింది. ఆరోజురాత్రే తన చిన్న బెడ్డింగు తీసికొని వెళ్ళిపోయాడు.

కామమ్మగారికి ఉదయం పరిస్థితి అర్థమైంది. లలితను పిలిచి, "అమ్మా! నీకు ఏం అన్యాయం..." అనబోతూ ఉండగానే, లలిత అడ్డుకొని. "ఛీ, అవేంమాట లమ్మమ్మా! ఆయనలాంటివారు కాదు. ఆ విచిత్రవ్యక్తి నాకేమీ అర్థంకాలేదు," అంది.

కాని అమ్మమ్మ కనుమరుగైన వెంటనే భోరున ఏడ్చింది.

## 7

రామం ఎంతోసేపు తీవ్రంగా ఆలోచించాడు. నిద్రలేమిచే కళ్లు ఎర్రబడ్డాయి, నీరసంగా ఉంది. రాత్రి రెండు దాటి ఉండవచ్చు. కుర్రాడు గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. ఆనాటి లలితను, రెండేళ్ళ తరువాత రామయ్యగారి రెండవభార్యగా చూడవలసివచ్చింది. క్లోరోఫారం వాసన చూసినట్లనిపించిందతనికి, శక్తినంతా కూడగట్టుకొని లేచి, గ్లాసెడు మంచి నీళ్ళు త్రాగి పడుకొన్నాడు.

ఆరోజు డ్యూటీ అయిపోగానే సాయంత్రం నాల్గింటికి గదికి చేరాడు రామం. బట్టలు మార్చుకొని కూర్చున్నాడు. లలితగారింటికి వెళ్ళటమా, మానటమా? ఎటూ స్థిరపరచుకోలేక పోయాడు. అలా ఆలోచిస్తూనే కూర్చుండిపోయాడు. ఎప్పుడో కుర్రాడు లైటు వెలిగించిపోయాడు.

"సార్! కారియర్ తెచ్చాను, భోజనం చేస్తారా?" అన్న కుర్రాడి మాటలు విని ఈ లోకంలో పడ్డాడు. అప్పటికే బాగా చీకటి పడిపోయింది.

మాట్లాడకుండా లేచి భోజనం చేసి పడుకొన్నాడు రామం.

వరుసగా మరి రెండురోజులవరకూ లలిత దగ్గరకు వెడదామనుకోవటం, మెట్లు దిగి తిరిగి లోపలికి వచ్చివేయటం చేశాడు.

మూడోరోజున బడినుండే సరాసరి రామయ్యగారింటికి వెళ్ళాడు. ఆయన అరుగుమీద కూర్చుని పాలేరుకు ఏదో పని పురమాయిస్తున్నాడు.

"రండి. రండి — ఈ మూడురోజుల నుంచీ ఏమైపోయారు? నేను వద్దామంటే కలుపు తీయించడం హడావుడిలో ఉండిపోయి ప్రొద్దుపోయాక వస్తున్నాను. ఈ వేళ తీరుబడి; నేనే వద్దామనుకొంటున్నాను," అన్నారు రామయ్యగారు లోపలికి దారితీస్తూ.

"లలితా! రామం మేష్టారు వచ్చారు, చూడు... కాఫీ తీసుకురా. నేను కాళ్లు కడుక్కొని ఇప్పుడే వస్తాను. కూర్చోండి," అన్నారు, తువ్వాలు భుజంమీద వేసి కొంటూ.

లలిత ఒంటినిండా చీర కప్పుకొని, కాఫీగ్లాసుతో వచ్చింది. ఏమి మాట్లాడాలో తెలియలేదు రామానికి. గుండె గొంతుకలో కొట్టుకొంది. తనొక మహాపరాధిలాగ వణికిపోతున్నాడు.

"ఈ మధ్య అసలు కనపడ్డమే మానుకున్నారు?" మృదువుగా అని కాఫీగ్లాసు టేబిలుమీద పెట్టింది లలిత.

కారుమేఘాల ఆకాశం మలయ మారుతానికి నిర్మలమయినట్లయింది. దడదడ లాడుతున్న అతని హృదయం శాంతించింది.

"ఏమీలేదు. మనసు బాగుండక."

"ఇక్కడకు వస్తే, ఇంకా మనసు పాడవుతుందేమో?"

"నేను చెప్పలేను. కానుకాని... మీ అమ్మమ్మగారు బాగున్నారా?"

"బాగానే ఉన్నారు."

"క్షమించు లలితా! నేను దురదృష్టవంతుణ్ణి. జీవితంలో పెన్నిధిని పోగొట్టుకొన్న మూర్ఖుణ్ణి."

"అవన్నీ అప్రస్తుతం..."

"నిజమే ననుకో... అయినా... నా ఆంత..."

"మిమల్ని, మీరు చిన్న బుచ్చుకోవటం ఏమంత మంచిదికాదు."

"లలితా ఇంక నిన్ను వదలి ఉండలేను." అని చటుక్కున ఆమెచేయి పట్టుకొన్నాడు.

లలిత మృదువుగా చేయి విడిపించుకొని, "ఇది పరాధీనమైంది. మరో జన్మఅంటూ ఉంటే అప్పుడు. త్వరగా మీరు పెళ్ళిచేసికోవటం మంచిది," అంది.

"కాదు లలితా! ఇప్పుడే ...ఈజన్మలోనే మనిద్దరం ఈ మానవులు లేని చోటినుండి దూరంగా, ఏ ప్రాంతానికైనా పోదాం."

"ఏం? ఈ మానవులు రాక్షసులా? నా భర్త నన్ను సిరీషపుష్పంలా చూసుకుంటున్నారు; వారు ఉత్తములు. వారికి సహధర్మచారిణి కావడం నా పూర్వపుణ్య విశేషం," అంది శాంతంగా.

"కావచ్చు. కాని, నాకు శాంతి కావాలి. నీవు లేక నాకు శాంతి లేదు. ఈ రాత్రికి..." వణుకుతున్న కంఠంతో ఎలాగో అనేశాడు.

లలిత మనస్సు సంక్షోభానికి గురి అయింది. కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి.



"చాలా ఆలస్యమైనట్లుంది. ఓ ఎత్తు వేద్దామా?" వచ్చారు రామయ్యగారు.

"ఈవేళ వద్దండి, నా కేమిటో బాగా లేదు రేపు." అని మెల్లగా అనేసి పంచ దులుపుకుంటూ బయటపడ్డాడు రామం.

రామయ్యగారు ఆశ్చర్యంగా నోరు తెరుచుకు ఉండిపోయారు.



# 8

రాత్రంతా ఘోరున వర్షం కురిసింది, దారిప్రక్క చిన్న వాగులు ప్రవహిస్తున్నాయి. సూర్యోదయమై చాలా సేపైనా చెట్లఆకులనుండి వర్షపునీరు జారుతూనే ఉంది.

"లలితా ... లలితా ..." ఆదరాబాదరా పరుగెత్తుకుంటూ ఇంట్లో అడుగుపెట్టారు రామయ్యగారు.

లలిత జాడ లేదు. తిన్నగా దొడ్లోకి పరుగెత్తారు. బావివద్ద బట్టలు తడుపుతోంది లలిత.

రామయ్యగారు ఆయాసంతో, "ఇది విన్నావా? రామం మేష్టారు మనింటి నుంచి తిన్నగా హెడ్మాష్టరు దగ్గరకు వెళ్ళి రెండునెలలు సెలవుపెట్టి రాత్రికి రాత్రే వెళ్ళిపోయాడుట. ఏమి మనిషో!" గుక్క తిప్పుకోకుండా అన్నాడు.

లలిత అనుకొంది "ఇంటికి వెళ్ళేలోపలే మనసు ఇంత మార్చేసుకున్నాడా? లేనిపోని ఆవేశాలు చెందడమే మరి. ఇంత వర్షంలో వెళ్ళిపోయే అవసరము ఏమొచ్చిందీ?" అనీ అనుకొంది. కళ్ళు ఒత్తుకొంటూ భర్త ననుసరించి లోపలికి దారితీసింది.